సీరియల్

సుంచోంగ్ డైరీ

రచన: రోమన్‌కిమ్ అనువాదం: శ్రీ కొడవంగ.టి

రోమన్‌కిమ్ ఉత్తరకొరియా నివాసి, యువ రచయిత. అధికారపత్రాల నుదహరిస్తూ ఆయన వ్రాసిన ఈ నవలకు చారిత్రక ప్రాముఖ్యతవుంది. రెండో ప్రపంచయుద్ధం ఒక వేపున సాగుతుండగనే అమెరికా సామ్రాజ్యవాదులు సోవియట్‌కు వ్యతిరేకంగా జపాన్ సైనికనాయకులతో సాగించిన కుట్రలూ, యుద్ధానంతరం జపాన్‌లో సైనికతత్వాన్ని నిలబెట్టేటందుకు చేసిన ప్రయత్నాలనూ ఆయన దీనిలో వివరించారు.

1950 నవంబరు 24 ఉదయం కొరియాలోని అమెరికన్ బలాలు, పెద్ద ఎత్తున తాకిడికి రలపడ్డాయి. ప్రధానమైన కొరియా ప్రజా సేనలనూ, సైనా వాలంటీరు దళాలనూ చుట్టుముట్టి, నాశనంచేసి మంచురియా సరిహద్దు చేరుకునే ఆశయంతో ఈ చర్య జరిగింది. అమెరికన్ సైన్యాలతోబాటు, బ్రిటిష్, ఆస్ట్రేలియన్, టర్కిష్, ఫిలిపిన్, సింగ్మన్‌కీ దళాలుకూడా ఈ చర్యలో పాల్గొన్నాయి.

అమెరికా అష్టకుసేనకు చెందిన ఒకటవ, తొమ్మిదవ దళాల అంజూ తోళ్చాన్‌లకు ఉత్తరాన వున్న ప్రాంతంనుంచి ప్రధానమైన దాడి సాగించాయి. యుద్ధం వాయువ్య, తూర్పు రంగాలవెంబడి సాగింది.

ప్రజాసేనయొక్క అగ్ర నాయకులు ఒక పథకం తయారుచేసి దాని ప్రకారం సుశిక్షణదారుల వెనుక పార్శ్వంలో సత్వరం సాగించవలసినదిగా పార్టిజాన్ దళాలకు ఉత్తరువు చేశారు. చాన్సిమ్‌కు దక్షిణాన కొండలలో ఉన్న దళాన్ని అమెరికా అష్టమసేనల వెనుక ప్రాంతం మీద దెబ్బతీయమనీ, వారి వార్తా సౌకర్యాలూ, యుద్ధ సహాయక సౌకర్యాలూ భగ్నం చేయమనీ హెచ్చరించారు.

ఈ దళం వెంటనే కదిలి పడమరకు వెళ్ళి సిన్సోన్సెన్-ఫ్యోంగ్యాంగ్ రైలుమార్గాన్ని అనేకచోట్ల పేల్చి, వాయువ్యదిశగా కదిలి యాంఘారీ స్టేషన్ సమీపంలో, మన్సోన్-ఫ్యోంగ్యాంగ్ రైలుమార్గాన్ని తెగగొట్టి రైలుస్టేషనును ఆక్రమించుకున్నది. దారిలో తగిలిన పికెట్ పహారా శత్రు సైనికులందరినీ పార్టీజాన్‌లు తుడిచిపెట్టేసి, అమెరికన్ సైనికులను చేరనేసే వాహనాలను డజన్లసంఖ్యలో ధ్వంసంచేశారు.

నవంబరు 26 సాయంకాలం సుమారు 4 గంటలవేళ పార్టీజాన్లు మూడు ముఠాలుగా చీలి, మూడు వైపులనుంచి సుంచోంగ్ నగరంలోకి జొరబడ్డారు. ఇక్కడే మొదటి అమెరికన్ దళంయొక్క హెడ్‌క్వార్టర్స్ ఉన్నది.

ప్రమత్తులై ఉన్న శత్రు సైనికులు ఈ దాడికి కంగారు తిన్నారు. అమెరికన్ సైనికులలో హెచ్చుమంది ట్రక్కులలోనూ, జీపులలోనూ ఎక్కి పారిపోయారు. సింగ్మన్‌రీ సైనికులు పిక్కబలం చూపించారు. సింగ్మన్‌రీ సైనికులలో ఒక ముఠా స్టేషనువద్ద ఉండేరసాయనాల కాగ్గానాలో చేరి, ఇంకా అమెరికన్ సైనికుల ఆక్రమణ కింద ఉన్న నగర ప్రాంతాలపై కాల్పులు సాగించారు. ఈ కాల్పుల అడావుడిలో అనేక ఎఫ్. 8 విమానాలు తక్కువ ఎత్తులో ఎగురుతూ వచ్చి తమసైనికులపైనే మెషీన్‌గన్‌లు ప్రయోగించసాగాయి. మరికొంతిసేపటికి బి-26 బాంబర్లు వచ్చాయి. అమెరికన్ సైనికులూ, సింగ్మన్‌రీ సైనికులూ ఎన్ని సంకేతాలు పంపినా వైమానికులు పాటించలేదు. అవి "కొరియన్ కమ్యూనిస్టుల మామూలు జిత్తులు" అనుకున్నారు.

బాంబుల వర్షం ఆగగానే పార్టిజాన్లు మళ్ళీ దాడి సాగించి నగరంలో శత్రు శేషం లేకుండా చేసేశారు. పార్టిజాన్లు తమ కార్యాలయాన్ని స్టేషన్ భవనంలో ఏర్పాటు చేసుకున్నారు. ఇదిజపాన్ వారిపరిపాలనలో కట్టినభవనం. స్టేషన్ ప్లాట్‌ఫారంమీద లబడితే, కొండ చరియమీద కట్టిన నగరమంతా కనిపిస్తుంది. నగరంలో చాలాభాగం తగలబడిపోతోంది. మంటల కుంకం రంగును పట్టి నాపాంబాంబులు వేసినట్టు తోస్తోంది

పట్టుబడిన యుద్ధసామగ్రితో ట్రక్కులూ, జీపులూ స్టేషనుముందు గుమ్మం ఆవరణలోకి ఒకేతీరున వస్తున్నాయి. పట్టుబడిన అమెరికన్ ఆఫీసర్లను తెచ్చారు. వారంతా రెండవ డివిజన్ చిహ్నాలను ధరించిఉన్నారు.

యంగ్ ఓక్ తాంగ్ అనే దుబాసి జపాన్ పేపర్స్ ఆఫీసులోకి పరిగెత్తుకుంటూ వచ్చింది. యుద్ధానికిముందు అమె జపాన్ స్త్రీం చదువుతుండిన విద్యార్థిని పెక్షిన్ నాయకుడు అన్ ఫ్యోంగ్ హాక్ బల్లమీద కూచుని తుపాకి కట్టుకట్టుకుంటున్నాడు

"త్వర కండి" అంటూ మళ్ళీ యంగ్ ఓక్ తాంగ్ బయటికి పరిగెత్తింది. ఫ్యోంగ్ హాక్ బయటికి వచ్చి జీప్‌లో ఎక్కాడు. ఓక్ తాంగ్ విపరీతమైన వేగంలో బండి నడుపుతూ దారిలో విషయం చెప్పింది. పట్టుబడిన సైనికులలో ఒకడు అమెరికన్ రహస్యశాఖ ఎక్కడ ఉన్నదీ చెప్పాడట. అమెరికన్ సైనికాధికారులు పారీఅయారు. వారి, వారి ఫైలీలు వెనక చిక్కి ఉండవచ్చు.

కారు ఒక భవనంముందుకు వచ్చి ఆగింది. ఆ భవనం తగులబడుతూంది. గాని, ఆ మంటలు నాపాం బాంబు మంటలు కావు ఓక్ తాంగ్ కారులో నుంచి దూకి లోపలి ఆవరణలోకి వెళ్ళింది. అక్కడ ఉన్న సైనికులు ఆమెను ఆపి, భవనం కూలటానికి సిద్ధంగా ఉందనీ, అందులో నిలుకితే ఎవరూ కనిపించలేదనీ చెప్పారు.

అమెరికన్లు ఫైలీలను అవరణలో ఒక మూల ఉన్న ఇటుకల ఇంటిలో ఉంచారు. వారు పారిపోతూ, ఫైలీలను నింపే వ్యవధిలేక, కిటికీలుండా చేతిబాంబు విసిరి వెళ్ళిపోయారు. దాని మూలంగా ముగ్గురు గాయపడ్డారు. విముక్తులైన కామ్రేడ్‌లు అప్పుడే రైలుస్టేషనుకు వెళ్ళిపోయారు.

ఒక సైనికుడు ఫ్యోంగ్ హాక్‌కు ఒక ఫోల్డరూ, ఒక తోలుసంచీఇచ్చి, అవి తనకు ఒకగదిలో దొరికాయన్నాడు. బల్లలమీద పెద్దపెద్ద మాపులూ, ఒక మూలగా చించి తగలబెట్టిన కాగితాలూ, ఫోల్డర్లూ అతనికి కనిపించాయట.

మరిఇద్దరు సైనికులు ఒక్కణ్ణి, అమెరికన్ సైనిక దుస్తులలో ఉన్నవాణ్ణి, తీసుకువచ్చారు. వాడి ఎడమచేతి పొక్కా మీద "వీరా" అనీ, దాని కింద "యుద్ధవిలేఖిరా" అనీ ఉన్నది.

"జపానువాడు లాగుంది. ఇల్లు తగలబెట్టాడు. చేతిలో పెట్రోలు డబ్బాఉంది" అన్నారు సైనికులు.

వాడు కొరియన్ భాషలో, "నేను జపానువాణ్ణికాను ... వాళ్ళు నన్ను నిర్బంధించారు..." అన్నాడు.

ఫైలీతోసహా సైనికులు కారులో ఎక్కారు. ఫ్యోంగ్ హాకు ఓక్ తాంగ్‌కేసి తిరిగి అధికారయుతమైన గొంతుతో, "మనం ఫైలీనీ, డాక్యుమెంట్లనూ వెంట తీసుకుపోతున్నాం గనక నువుకారును ఆత్మహత్యకు అనుకూలించే వేగంతో తోలనవసరం లేదు," అన్నాడు. "మంచిది" అన్నది ఓక్ తాంగ్ వినయంగా. కాని వారు గమ్యస్థానం చేరేముందు కారు ఎంత వేగంతో మలుపుతిరిగిందంటే, ఒక సైనికుడు కెవ్వున కేకపెట్టాడు.

సైనికులు ఫైలీని స్టేషను వెయిటింగ్ రూముకు తీసుకువెళ్లారు. ఫ్యోంగ్ హాక్, ఓక్ తాంగ్‌తో సహా పెద్ద అధికారిని చూడబోయాడు. ఈ అధికారి హోంగిల్ యోంగ్ అనే మాజీ కార్మికుడు. ఆయన పట్టుబడిన డాక్యుమెంట్లవివరాలు తయారు చెయ్యమని అడిగాడు. ఫోల్డరుమీద "అతి రహస్యం—'జె' గ్రూప్" అని రాసిఉంది. అందులో చైనాభాషలో అచ్చువేసిన కరపత్రాలున్నాయి. ఐక్యరాజ్య సర్వసేనాని సంతకంతో చైనా, మంగోలియా ప్రజల కొక విజ్ఞప్తి ఈ కరపత్రాలలో ఉన్నది.

పెద్ద అధికారికి చైనాభాషవచ్చు ఆయన జపానులో యుద్ధం జరిగినంతకాలమూ జనరల్ లిన్ పియావో సైన్యంలో పనిచేసినవాడు ఆయన కరపత్రాన్ని చదివి, ఒకటి విడిచి ఒకటి పగిలినవాటిని తగలబెట్టమని ఉత్తరువిచ్చాడు

"యాలూనది దాటగానే వీటిని పంచిపెట్టాలని ఉద్దేశించారు అంతా సిద్ధం చేసుకున్నారు దుర్మార్గులు," అన్నాడాయన.

తోలు సంచీలో చదరంగంమీద ఒక పుస్తకమూ, కాలికో అట్టవేసిన లావుపాటి నోటు పుస్తకమూ ఉన్నాయి. చదరంగం పుస్తకంలో విశేషం ఏమీలేదని ఫ్యోంగ్ హాక్ నిర్ణయించి, నోటు పుస్తకం తీసుకున్నాడు. చూడగానే అది ముఖ్యమైనదిగా కనబడింది. అది జపాను భాషలోని 'కటకన', "హిరగన" లిపులు రెంటిలోనూ వ్రాసి ఉంది. ఆయన ఎక్కడో ఒక పేజీతీసి చదవనారంభించే సరికి పెద్ద అధికారి అడ్డు వచ్చి, "ఇది మొత్తం చదివాలి. వెంటనే ఆ పని ప్రారంభించు" అన్నాడు.

మరుసటి రోజు పుస్తకాన్ని పరిశీలిస్తూ ఓక్ తాంగ్ ఒక్కసారి "తెలివిగా! ప్రతి పేజీలోనూ ఒక్కొక్క అక్షరమూ, పేజీ సంఖ్యా గుర్తుపెట్టి ఉన్నాడు. ఇదేదో రహస్య సందేశాలను విప్పే సంకేతం," అన్నది.

"అది కనిపెట్టటం చాలా కష్టం." అని ఫ్యోంగ్ హాక్, బుద్ధిగోక్కుంటూ గొణిగాడు.

"కష్టాలను జయించటానికి మంచి మార్గం జయించటమే!" అన్నాడు పెద్ద అధికారి. అది ఆయన అనుభవ సూత్రం.

ఫ్యోంగ్ హాక్ డిస్పాచర్స్ ఆఫీసులోకి తిరిగివచ్చి సంకేతం సహాయంతో నోటు పుస్తకములోని రాతను విప్పి రాయసాగాడు. దస్తూరికి అలవాటు పడినకొద్దీ పని సులువుగా సాగింది. ఆయన ఈపనిలోఉండగా ఓక్ తాంగ్ చాలాసార్లు వచ్చి ఏవేవో వార్తలు చెప్పి వెళ్ళింది. ఒకసారివచ్చి, ఇల్లు తగలబెట్టిన ఫైలీ తానెవరో బయటపెట్టాడనీ, ఇంకా అనేక వింత విషయాలు బయటపెట్టాడనీ అన్నది. ఇంకొకసారివచ్చి, ప్రజా సేనలూ, చైనా వాలంటీరు దళాలూ ప్రతి యుద్ధం సాగించి అమెరికన్ రెండవ, ఇరవై ఆయిదయ డివిజన్‌లను తుక్కు రేగ కొడుతున్నారని చెప్పింది.

తెల్లారేలోపుగా ఫ్యోంగ్ హాక్ ఆ నోటుపుస్తకాన్ని విప్పి రాసేశాడు. అది ఒక డయిరీ. అందులోని వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

డయిరీ

కొండమీదనున్న పాతమంటపం నుంచిచూస్తే పట్టణ పరిసరాలు, ముఖ్యంగా దక్షిణద్వారంనుంచి వచ్చే రోడ్డు, మహాఅందంగా ఉంటాయి. దూరాన రాతివంతెనా, దాని కుడి పక్కగా కొండ చరియపై దేవదారు ఆడవులూ కనిపిస్తాయి. నేను మండపం పిట్టగోడ పక్కన నిలబడి ఉండగా నాదుబాసి, పాక్ చాద్యోంగ్ నాకీ కథ చెప్పాడు.

లీ వంశానికి చెందిన 22 వ సంతతి రాజు చోంగ్ చోంగ్ నూటయాభై ఏళ్ళకు పూర్వమే ఈ మంటపం కట్టించాడట. ఆయన తండ్రి అయిన చాంగ్ హోన్ యువరాజు సమాధి ఆకనిపించే కొండ అవతల ఉన్నది. ఈ యువరాజు మరణం అతి విచిత్రంగా సంభవించింది.

ఈ యువరాజుకూ ఆయనతండ్రికీ పైదేశిక విధానాలగురించి అభిప్రాయ భేదాలు వచ్చాయిట చైనాను జయించటం అత్యవసరమని యువరాజు అన్నాడట దీనికి తండ్రి ఒప్పుకోక తిన కుమారుణ్ణి ఒక పెట్టెలో పెట్టించి పెట్టె మూతకు మేకులు కొట్టించాడట. ఆరవరోజున యువరాజు మరణించాడట నాదుబాసి, 188 ఏళ్ళ కితం జరిగిన ఈ సంఘటనను, ఆశ్చర్యం మానినవాడన్లే అతి మూర్ఖంగా వర్ణించాడు. (సశేషం)



శామాలమ్మ గుడి – రాజమండ్రి

జి. వి. యస్ ప్రొడక్షన్సువారి "సొంతపూరు" చిత్రంలో రామారావు, రమణారెడ్డి రాజసులోచన

సినిమా

పనివారి తగ్గింపు

ఝుంజక్ ఝుంజక్ పాయల్ బాజే వగైరా చిత్రాలను నిర్మించి లక్షల కొలది రూపాయలు గడించిన శ్రీ శాంతారాం తన రాజకమల్ స్టూడియోలో పనిలేదంటూ నూరు మందికి పైగా పనివారిని తొలగించారు. పనివారు తమ సంఘంద్వారా ఈ విషయమై తీవ్రమయిన కృషి సాగిస్తున్నారు.

బెర్లిన్ ఫిలిం ఫెస్టివల్

బెర్లిన్‌లో జరుగుతున్న ఫిలిం ఉత్సవాలలో భారతీయ చిత్రాలు కూడా కొన్ని ప్రదర్శింపబడుతున్నాయి. ఈ సందర్భంలో ఇండియానుండి కామినీకౌశల్, నరుపారాయ్, కమల్ రాయ్, జయంత్ దేశాయ్ మొదలయినవారు బెర్లిన్ వెడుతున్నారు.

కాబూలీవాలా

విశ్వకవి రవీంద్రుని కాబూలీవాలా అనే కథను బెంగాలీభాషలో చిత్రం తీస్తున్నారు. ఈ చిత్రానికి అవసరమైన కొన్ని దృశ్యాలను అఫ్ఘనిస్తాన్‌లో తీస్తున్నారు.

రెస్పెక్టబుల్ ప్రోస్టిట్యూట్

నీగ్రోలపై అమెరికనులు సాగించుతున్న అత్యాచారాలనూ, నీతిమంతులు వాని నెదుర్కొని ప్రతిఘటించడాన్నీ తెలుపుతున్న వాస్తవిక చిత్రం. ఇది ఫ్రాన్సులో తయారయింది. అమెరికను నాగరికత వాస్తవికతను తెలిపే ఈచిత్రం ఈనెల 18వ తేదీ ఉదయం విజయవాడ లీలామహల్‌లో ప్రదర్శించబడుతుంది.

తెలుగు చిత్రపరిశ్రమలో కొత్తపద్ధతి

ఇంతవరకు నటీనటులు దర్శకులతో ఏర్పాట్లు చేసుకోవడం వగైరాపనులన్నీ స్వయంగానే చేసుకొంటున్నారు. ఈ మధ్య సినిమానటుడు శ్రీ ఎ. నాగేశ్వరరావు దక్షిణభారత సినీ జర్నలిస్టులతో మాట్లాడుతూ తాను బుకింగ్ ఏజంట్లను నియమించుకొన్నానన్నారు. దీనివలన బాదరబందీ తొలగి తమకు విశ్రాంతి లభించగలదని ఆశిస్తున్నామన్నారు.

హరిశ్చంద్ర

రాజ్యం పిక్చర్సువారి ఈ చిత్రం పూర్తి అయినట్లే. 19 వ తేదీన సెన్సారు జరుగుతుంది. దీనిలో శ్రీమతి లక్ష్మీరాజ్యం, రంగారావు, రేలంగి, గుమ్మడి మొదలయినవారు నటిస్తున్నారు. శ్రీ కొసరాజు పాటలు. సి. శే. బలిజేపల్లి లక్ష్మీకాంతకవి, పద్యాలూను. డైరెక్షన్ జంపన.

ఉమాసుందరి

జూపిటర్సువారి ఉమాసుందరి నిర్మాణం పూర్తి కావచ్చింది.

'రెస్పెక్టబుల్ ప్రాస్టిట్యూట్'

పై పేరుగల ఫ్రెంచి చిత్రం ఇంగ్లీషు సైటిల్సులో ప్రప్రథమంగా ఈనెల 13 నుండి విజయవాడ లీలా మహల్ ప్రదర్శింపబడుచున్నది. ఉత్తమ చిత్రమని పత్రికలచేత ప్రశంసించబడినది.



ఎ. వి. యం వారి "భాయి భాయి" హిందీచిత్రంలో ఒక దృశ్యం

గోదావరి డాక్యుమెంటరీ చిత్రం

గోదావరి అనే పేరుతో ఫిల్మ్స్ శాఖవారు తయారుచేసిన కొత్త డాక్యుమెంటరీ చిత్రం మే 11 వ తేదీన విడుదల చేయబడుతుంది. గోదావరి నదీమతల్లి గమనం, యీ నదివల్ల ఆ ప్రాంతానికి కలిగే మేల్లు, నదీ తీరమైన ముఖ్యయాత్రా స్థలాలు, నదిపై నిర్మిస్తున్న ఆనకట్టలు, యీ డాక్యుమెంటరీలో చిత్రించబడ్డాయి.

స్వీకారం

విశాలాంధ్ర వచ్చింది

రచన: శ్రీ దేవులపల్లి రామానుజరావు

వల: 0—4—0

విశాలాంధ్ర మహాసభ

నిజాంవాహినీరోడ్, హైద్రాబాద్

బాలవీర

బాలవీర లిఖిత పత్రిక ఏప్రియల్ సంచిక మా కార్యాలయానికి అందినది. అయిదేండ్లుగా – కొన్ని అడ్డంకులు వచ్చినా – ఈ పత్రికను వరంగల్ బాలలు నిర్వహించుతున్నందుకు చిన్నారిలోకం అభినందనలు అందచేస్తున్నది.

రంగు రంగుల కాగితాలపై, రంగు పెన్సిళ్ళతో వ్రాసిన కథలతో, చక్కనిచిత్రాలతో, మంచికథానికలు, గేయాలు, వ్యాసాలతో 'బాలవీర'ను ఆకర్షవంతంగా తీసుకువచ్చిన వరంగల్ బాలవీర సంఘాన్ని అభినందిస్తున్నాం.

అమరజీవి

(బుర్రకథ)

రచన మిత్రశ్రీ వెల 0-2-0

తెలుగు కళాసమితి, పత్తికొండ

వారి ప్రచురణ.

రాపూన్ ప్రొడక్ట్స్

అగ్రహారం — గుంటూరు

సర్వరకాల రోగములకు గ్యారంటీ

హోమియోచికిత్స

కేటలాగు వ్రాయండి

సుసమ పేరు 1885 నుండి ప్రసిద్ధి. లిటీ క్వాలిటీ ప్రొడక్ట్సు భారతదేశములో పేరు గాంచినది.

గోదావరి పుష్కర

ఎగ్జిబిషన్ స్టాలు 329.

(మునిసిపల్ స్టాడియంపక్క)

చూడండి

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితం: 1923

ప్రధాన కార్యాలయము - మచిలీపట్టణము

1 సంవత్సరము క్యాషు సర్టిఫికేట్లు

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీల యందును మూడు సంవత్సరముల క్యాషు సర్టిఫికెట్లు జారీచేయబడుచున్నవి. ప్రతి రు. 100 ల డిపాజిటునకు మూడుసంవత్సరముల అనంతరము రు. 100 లు ఇవ్వబడును.

వివరములు బ్యాంకుయొక్క ఏ ఆఫీసు నందైనను తెలుసుకొనవచ్చును.

ఏకేశ్వరపు రామచంద్రమూర్తి.

ఎం. ఏ., ఎల్. ఎల్. బి., బి. టి.,

జనరల్ మేనేజరు.

గానన్ డంకర్లీ అండ్ కంపెనీ

(మద్రాస్) ప్రయివేటు లిమిటెడ్

హెడ్డాఫీసు: మద్రాసు

బ్రాంచీలు: విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, కర్నూలు

నిర్మాణ ఇంజనీయర్లు

గోదావరియందు గన్నవరము ఆక్వెడక్టు పునర్నిర్మాణం, పాత దానితో ఆనుకొని ఉపరి ఆక్వెడక్టు నిర్మాణం, ధవళేశ్వరం దిగువన విద్యుచ్ఛక్తిశాఖవారి తరఫున మాచ్ ఖండ్ హైటెన్షన్ లైనుల నిమిత్తం నదియందు దిమ్మల నిర్మాణం, పోలవరము నందు రామపాదసాగరు ప్రాజెక్టు పూర్వాంగ పరిశీలన మొదలగు పనులు చేసినవారు. ప్రస్తుతములో, మాచ్ ఖండ్ స్కీములో డాములు, పవరుహౌస్, విజయవాడలో కృష్ణా బ్యారేజి, రోడ్డుబ్రిడ్జి నిర్మాణములు జరుగుచున్నవి.

ఇటువంటి నిర్మాణపు పనులు చేయుటకు ఎల్లప్పుడు సంసిద్ధులు.

అందముగా నుండి...

మృదువుగా వ్రాయును



తయారు చేయువారు: ప్రకాష్ మెటిల్ వర్క్సు, బొంబాయి 4.

SOLE DISTRIBUTORS: P. RAMANLAL & Co.,

116/18, Narayan Dburu Street, Bombay - 3.

ముందుకు చూచి ముందడుగు వేయుండి

HCC 106